ప్రజాశక్తి



వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఇంకా తేలని వ్యవహారం...

- తేలని టిడిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి - ఎంపికపై దృష్టి సారించిన అధిష్ఠానం - పెరుగుతున్న ఆశావహులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

టిడిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి ఎవరనేది ఇంకా తేలడం లేదు. అభ్యర్థి ఎంపికపై టిడిపి అధిష్ఠానం దృష్టి సారించింది. అభ్యర్థిని ఇంకా ప్రకటించకపోవడంతో ఆశావహులు పెరుగుతున్నారు...


డాక్టర్ సంజీవ్ కుమార్ బిటి.నాయుడు నాగరాజు

కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల హడావుడి మొదలైంది. అధికార వైసిపి జిల్లాలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ప్రతిపక్ష టిడిపి కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు, కర్నూలు, కోడుమూరు, పత్తికొండ, మంత్రాలయం అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. జిల్లాలోని ఆదోని, ఆలూరు అసెంబ్లీ స్థానాలకు కర్నూలు పార్లమెంట్ స్థానానికి టిడిపి అభ్యర్థులను ప్రకటించలేదు. కర్నూలు ఎంపీ అభ్యర్థి ఎవరనేది తేలలేదు. దీంతో ఆ పార్టీ నేతల్లో ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే పలువురు అభ్యర్థులు ఎంపీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నారు. ప్రధానంగా పంచలింగాలకు చెందిన కురువ నాగరాజు, ఎస్.సంజీవ్ కుమార్, బిటి నాయుడు పేర్లు ఎంపీ అభ్యర్థిగా వినిపిస్తున్నాయి. కర్నూలు ఎంపీ అభ్యర్థిపై టిడిపి అధిష్ఠానం దృష్టిసారించింది. ఇప్పటికే ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా అభ్యర్థులకు సంబంధించిన సర్వే చేపట్టింది. కురువ నాగరాజు ప్రస్తుతం కర్నూలు మండలం పంచలింగాల ఎంపిటిసి సభ్యునిగా ఉన్నారు. కురువ సామాజికవర్గం కింద టిడిపి పంచలింగాల నాగరాజు పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. సింగరి సంజీవ్ కుమార్ కర్నూలు ఎంపీగా ఉండగా తొలుత వైసిపి కర్నూలు ఎంపీ అభ్యర్థిగా గుమ్మనూరు జయరాం పేరును ప్రకటించింది. దీంతో సంజీవ కుమార్ మనస్థాపానికి గురై ఎంపీ పదవికి, వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరారు. ఇప్పటికే ఎంపీ చేసిన అనుభవం ఉండటం, బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కావడంతో టిడిపి అధిష్ఠానం కర్నూలు ఎంపీ అభ్యర్థిగా సంజీవ్ కుమార్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. దాదాపు ఆయనకే టికెట్ ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరో వైపు కర్నూలు టిడిపి ఎంపీ అభ్యర్థిగా బిటి.నాయుడు పేరు వినిపిస్తోంది. ఆయన ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులుగా, శాసనమండలి సభ్యులుగా ఉన్నారు. వైసిపి కర్నూలు ఎంపీ అభ్యర్థిగా వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన బివై.రామయ్యను ప్రకటించడంతో అదే వర్గానికి చెందిన బిటి నాయుడును బరిలోకి దింపాలని టిడిపి అధిష్ఠానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ ఎంపీ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో టిడిపి నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది. కర్నూలు టిడిపి ఎంపీ అభ్యర్థిని ఆ పార్టీ నేడో, రేపో ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

అప్పారి ఆశయాలు స్ఫూర్తి

- యుటిఎఫ్ నాయకులు
- ఘనంగా వెంకటస్వామి వర్ధంతి సభ

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

యుటిఎఫ్ ఉద్యమ నిర్మాత, అమరజీవి అప్పారి వెంకటస్వామి ఆశయాలు స్ఫూర్తిదాయకమని యుటిఎఫ్ నాయకులు కొనియాడారు. వెంకటస్వామి మరణించి రెండు దశాబ్దాలు గడచినా ఆయన ఆశయాలు సజీవంగా ఉన్నాయని, ఆయన ఆశయాలే ఉద్యమాలకు స్ఫూర్తి అని తెలిపారు. గురువారం నగరంలోని కెకె భవన్‌లో యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అప్పారి వెంకటస్వామి 24వ వర్ధంతి సభ నిర్వహించారు. వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తిమ్మన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు హేమంత్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ జయరాజు మాట్లాడారు. అప్పారి స్ఫూర్తే నేటికీ యుటిఎఫ్ నాయకులను నడిపిస్తోందని తెలిపారు. ఒక సంస్థకు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి 25 ఏళ్ల పాటు అదే బాధ్యతలో పనిచేసి, అత్యంత వైభవంగా రజతోత్సవాలను నిర్వహించారని చెప్పారు. తర్వాతి తరానికి నాయకత్వ బాధ్యతలు అప్పగించిన అరుదైన నాయకులు వెంకటస్వామి అని తెలిపారు. 7 వేల సభ్యత్వంతో ప్రారంభమైన యుటిఎఫ్ వెంటకస్వామి నాయకత్వంలో లక్ష సభ్యత్వానికి చేరుకొందని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 23 జిల్లాల్లోని అన్ని ప్రాంతాలకు వ్యాపించి ఉపాధ్యాయ సంఘాల్లో యుటిఎఫ్‌ను అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. కార్యకర్తలకు సమస్యల పట్ల అవగాహన కల్పించేదిగా ఉండేదని, సమావేశం చివరివరకూ చర్చల సరళిని గమనిస్తూ వెంకటస్వామి ముక్తాయింపు కార్యకర్తలను ఆకట్టుకొనేదని కొనియాడారు. నాయకులు టిఎల్.నారాయణరెడ్డి, హనుమంతు, దుర్గాప్రసాద్, దొంతుల రాములు, కెంగార మోహన్, కాంతారావు, హనుమన్న పాల్గొన్నారు.

ఘనంగా డౌన్స్ సిండ్రోమ్ దినోత్సవం

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలు మెడికల్ కళాశాలలోని న్యూ లెక్చర్ గ్యాలరీ సమావేశ భవనంలో ప్రపంచ డౌన్స్ సిండ్రోమ్ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. డిఎంహెచ్ఒ డాక్టర్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డౌన్స్ సిండ్రోమ్ పిల్లలు అందరి మాదిరిగానే పుడతారని చెప్పారు. కానీ చిన్నారులు ఎదుగుతున్న కొద్దీ రకరకాల సమస్యలు మొదలవుతాయని తెలిపారు. ఈ పిల్లల్లో ముఖం భిన్నంగా కనిపిస్తుందని, తల వెనుక భాగం సమతులంగా ఉంటుందని చెప్పారు. ముక్కు ఎముక ఎదగకపోవడం వల్ల ముక్కు దూలం కుంగిపోతుందని తెలిపారు. రెండు కళ్ల మధ్య దూరం, కంటి రెప్ప మడత ఎక్కువగా ఉంటాయని, కళ్లు తిరిగి పోయినట్లు బాదం ఆకారంలో కనిపిస్తుంటాయని చెప్పారు. నోరు చిన్నగా ఉండటం వల్ల నాలుక బయటకు చాస్తుంటారని, అరచేతిలో అడ్డంగా ఒకే గీత ఉంటుందని తెలిపారు. చేతులు, పాదాలు పొట్టిగా, పాదం బొటనవేలు పక్క వేలుకు దూరంగా ఉంటాయని చెప్పారు. కండరాల పటుత్వం అంతగా లేకపోవడం వల్ల కదలికలు నెమ్మదిస్తాయని తెలిపారు. మిగతా పిల్లలతో పోలిస్తే వీరిలో బుద్ధి కుశలత తక్కువగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వాస్పత్రి చిన్న పిల్లల విభాగపు హెచ్ఒడి డాక్టర్ విజయ ఆనంద బాబు మాట్లాడుతూ... ఈ వ్యాధితో బాధపడే పిల్లల్లో భౌతిక పెరుగుదల లేకపోవడం, బుద్ధి మాంద్యం, చురుకుదనం లోపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. గర్భిణీ దశలోనే వైద్యుల సలహా మేరకు వైద్యం తీసుకుంటే జన్యుపరమైన సమస్యలు నివారించవచ్చని చెప్పారు. గర్భస్థ శిశువుల జన్యు లోపాలను ముందుగానే ఎన్‌టి స్కాన్ పరీక్షల ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. ఆర్‌బిఎస్‌కె సమన్వయకర్త డాక్టర్ శైలేష్ కుమార్, డాక్టర్ కరుణాకర్ రెడ్డి, డైస్ వైద్య నిపుణులు డాక్టర్ సృజన, డైస్ మేనేజర్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.



చిన్నారుల తల్లులతో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ డాక్టర్ ప్రవీణ్ కుమార్

ఓటే ఆయుధం...

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - ఆదోని

ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఆయుధం ఓటు అని, అలాంటి ఆయుధాన్ని ప్రజలందరూ కచ్చితంగా వినియోగించుకోవాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. గురువారం ఆదోని మున్సిపల్ గ్రౌండ్ నుంచి భీమా సర్కిల్ వరకు 'స్వీప్' ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎస్పీ కృష్ణకాంత్‌తో కలిసి కలెక్టర్ సృజన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వినియోగం, ఓటు ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఓటు వేయడం ప్రజలందరి బాధ్యత అని చెప్పారు. ఓటు హక్కును పూర్తిస్థాయిలో వినియోగించుకునే సమయంలో ఏమైనా ఆటంకాలు ఎదురు కావచ్చని తెలిపారు. అది వ్యవస్థ రూపంలో కావచ్చు, బయట నుంచి వచ్చే ప్రలోభాలు కావచ్చు.. అలాంటి భయాలేవీ లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసే విధంగా వాతావరణం కల్పించడం తమ బాధ్యత అని చెప్పారు. ఆదోని పట్టణ వాసులందరూ బాధ్యతగా మే 13న జరిగే పోలింగ్‌లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ... ప్రజలందరూ ఎవరికీ భయపడకుండా స్వేచ్ఛగా వారి ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. భద్రత పరంగా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలను తీసుకుంటామని పేర్కొన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఆదోని డీఎస్పీ శివ నారాయణ స్వామి, ఆదోని తహశీల్దార్ హసీనా సుల్తానా, ఆదోని మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు. **మంత్రాలయం**లోని టిటిడి కల్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయిలో గల ఎన్నికల సిబ్బందితో రిటర్నింగ్ అధికారి ఎ.మురళి అధ్యక్షతన ఎస్పీ కృష్ణకాంత్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సృజన మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నాటి నుంచి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పని చేస్తున్న విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. విధులు వేరైనా బాధ్యత మాత్రం ఒకటే అని చెప్పారు. ఎన్నికల విధుల్లో బిఎల్ఒల బాధ్యత కీలకమని తెలిపారు. బిఎల్ఒలు ఎలాంటి ప్రలోభాలకూ లోను కాకుండా నిర్భయంగా, నిష్పక్షపాతంగా బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్ లైట్లు ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, వికలాంగుల కోసం ర్యాంపులు ఉన్నాయో లేదో చూసుకోవాలని చెప్పారు. ఎఆర్ఒ శ్రీధర్ మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ డాక్టర్ సృజన, ఎస్పీ కృష్ణ కాంత్ పరిశీలించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 57, 58ను తనిఖీ చేశారు. గ్రామస్తులతో మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో నిర్భయంగా ఎవరికి నచ్చిన వారికి ఓటు వేసుకునే అవకాశం కల్పిస్తున్నామని, ఎవరూ భయాందోళనలు చెందవద్దని భరోసా ఇచ్చారు. గత ఎన్నికల వేళ చిన్న పాటి ఘర్షణలు జరిగాయని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అందుకే ముందు జాగ్రత్త చర్యగా ఓటర్లకు తగిన భద్రత కల్పిస్తామని చెప్పారు.



ఆదోనిలో ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ సృజన


మంత్రాలయంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ


కవాతు చేస్తున్న పోలీసులు

గ్రామాల్లో పోలీసుల కవాతు

ప్రజాశక్తి - తుగ్గలి

మండలంలోని రాతన, జొన్నగిరి గ్రామాలలో సాధారణ ఎన్నికల నేపథ్యంలో పత్తికొండ రూరల్ సి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సహస్ర సేవాబల్ సిబ్బందితోపాటు స్థానిక పోలీసులు గురువారం కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తికొండ రూరల్ సిఐ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా ఉండాలనే ఉద్దేశంతో గ్రామాలలో సహస్ర సేవ్ బల్ సిబ్బందితో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెపారు. కార్యక్రమంలో ఎస్సైలు మల్లికార్జున, రామాంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి : బలరాం గౌడ్

ప్రజాశక్తి - వెల్దుర్తి

టిడిపి అధికారంలోకి వస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం వెల్దుర్తి పట్టణంలోని 12వ వార్డులో టిడిపి మండల అధ్యక్షుడు టి.బలరాం గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు బొమ్మన శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో టిడిపి ఆదరించాలని ప్రజలను కోరారు. టిడిపి అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరభద్రుడు, రాఘవేంద్ర గౌడ్, బాలరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కరపత్రాలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రచారంలో వాలంటీర్లు పాల్గొంటే క్రిమినల్ కేసులు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఎన్నికల ప్రచారంలో వాలంటీర్లు పాల్గొంటే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వచ్చి మూడు, నాలుగు రోజులు గడిచినప్పటికీ ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించి ఇంకా ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయన్నారు. పబ్లిక్ ప్రాపర్టీస్, ప్రైవేట్ ప్రాపర్టీస్ మీద పోస్టర్స్, హోర్డింగ్స్, బ్యానర్స్ తదితరాలను ఇప్పటికే తీసేసి ఉండాల్సిందన్నారు. ఇప్పటికి తీసేయకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రిటర్నింగ్ అధికారులు ఎంపిసి టీమ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్‌పైన కంట్రోల్ తెచ్చుకోవాలన్నారు. ప్రతి రోజూ, ప్రతి కేసుపై ఫాలో అప్ చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిన వారికి నోటీసులు ఇవ్వడంతో పాటు క్రిమినల్ కేసు కూడా ఫైల్ చేస్తామని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియచేయాలని అధికారులకు సూచించారు. సివిజిల్‌కి ఫిర్యాదుల పరిష్కారంలో పాణ్యం, పత్తికొండ నియోజకవర్గాలు వెనుకబడి ఉన్నాయని, 33 శాతం మాత్రమే చేశారన్నారు. వంద నిమిషాల్లో పరిష్కరించాల్సి ఉండగా రెండు గంటలు దాటుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లా మొత్తం 71 శాతం మాత్రమే పరిష్కారం ఉందని, సివిజిల్ ఫిర్యాదులను వంద శాతం 100 నిమిషాల్లో పరిష్కరించాలన్నారు. రాను రాను ఫిర్యాదులు పెరిగే అవకాశం ఉందని, కాబట్టి ఈ అంశంలో చురుగ్గా ఉండాలన్నారు. టెలీకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కర్నూలు ఆర్‌డిఒ శేషి రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి

- పాణ్యం నియోజకవర్గ ఆర్ఒ నారపు రెడ్డి మౌర్య

ప్రజాశక్తి - కర్నూలు హాస్పటల్

పాణ్యం నియోజకవర్గంలోని ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పాణ్యం నియోజకవర్గ ఆర్వో, జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య పేర్కొన్నారు. పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భాగంగా 14, 15 పోలింగ్ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు, నచ్చినవారికి ఓటు వేసుకోవచ్చని అన్నారు.

అనంతరం స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా కల్లూరు మండలం షరీన్ నగర్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి కల్లూరు ఎంఇఒ ఆఫీస్ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలిలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పాల్గొన్నారు. స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం) కార్యక్రమంలో భాగంగా ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు. ఈ ర్యాలీలో పాల్గొన్న యువత ఓటు హక్కు ప్రాముఖ్యతను గురించి ఓటర్లకు తెలియజేసి వారి ఓటును సద్వినియోగం చేసుకొనేలా ఓటర్‌ను చైతన్య పరచాలని జాయింట్ కలెక్టర్ యువ ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు తహసీల్దార్ మునివేలు, బూత్ స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ల అవగాహన ర్యాలీలో పాల్గొన్న పాణ్యం నియోజకవర్గ ఆర్ఒ నారపురెడ్డి మౌర్య

ఫిలిం టివి థియేటర్ రంగంలో ఉచిత నట శిక్షణ

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

టిజివి కళాక్షేత్రం ఆధ్వర్యంలో ఫిలిం థియేటర్ టివి రంగంలో ఆసక్తి ఉన్న యువతీ యువకులకు ఉచితంగా నట శిక్షణ ఇవ్వనున్నట్లు టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, శిక్షణ నిర్వాహకులు జల్లు కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 24వ తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆసక్తిగల యువతీ యువకుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. శిక్షణలో పాల్గొనేవారు కనీసం పదో తరగతి పాసై, 15 ఏళ్ల నుంచి 25 ఏళ్ల వయస్సు కలిగిన వారై ఉండాలన్నారు. నటన పట్ల ఆసక్తి ఉండి తెలుగులో చక్కగా మాట్లాడగలిగిన వారై ఉండాలని, ఎంపికైన యువతి యువకులకు ఏప్రిల్ 4వ తేది నుంచి మే 30వ తేదీ వరకు శిక్షణ ఇస్తామని, ప్రారంభ, ముగింపు సమావేశంలో ప్రముఖ సినీటీవీ జబర్దస్త్ కళాకారులు అతిథులుగా పాల్గొంటారన్నారు. ఒక సాంఘిక నాటకం ఒకసారి ఫిల్మ్ విద్యార్థుల చేత ప్రదర్శింపచేయనున్నట్లు తెలిపారు.

ఎన్నికల నియమావళి అమలుపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.సృజన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుండి 20వ తేదీ వరకు పబ్లిక్ ప్రాపర్టీస్ మీద ఉన్న 15,115 గోడ రాతలు, పోస్టర్లు, బ్యానర్లు తదితరాలను తొలగించామని పేర్కొన్నారు. ప్రైవేట్ ప్రాపర్టీస్ మీద ఉన్న 5649 గోడ రాతలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించామన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన 12 మంది వాలంటీర్లను ఉద్యోగం నుంచి తొలగించామని తెలిపారు.. కర్నూలు నియోజక వర్గం నుండి ఒకరు, ఆదోని నియోజకవర్గం నుండి ఒకరు, ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి 8 మంది, పాణ్యం నియోజకవర్గం నుంచి ఇద్దరు మొత్తం 12 మంది వాలంటీర్లను తొలగించామని వివరించారు. ఓటర్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 ద్వారా 420 కాల్స్ రాగా వాటిని పరిష్కరించామని తెలిపారు. అలాగే ఎన్ఎస్‌జిపి కింద 594 ఫిర్యాదులు రాగా 461 ఫిర్యాదులను పరిష్కరించామని పేర్కొన్నారు. కర్నూలు జిల్లా టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 7755, కాల్ సెంటర్ నెంబర్ 08518-220125 ద్వారా 9 కాల్స్ రాగా వాటిని పరిష్కరించినట్లు తెలిపారు. జిల్లాలో సి విజిల్ యాప్ ద్వారా 46 ఫిర్యాదులు రాగా ఇందులో సహేతుకంగా ఉన్న 28 ఫిర్యాదులను పరిష్కరించామని పేర్కొన్నారు. 71 శాతం ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించినట్లు తెలిపారు. వంద శాతం సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

రాజకీయ బ్యానర్లు, స్టిక్కర్లు తొలగింపు

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

సార్వత్రిక ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జి.సృజన, కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్పొరేషన్ కమిషనర్ ఎ.భార్గవ్ తేజల ఆదేశాల మేరకు గురువారం నగరంలోని అన్ని ప్రాంతాల్లో రాజకీయ ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాలు, స్టిక్కర్లు తదితర వాటిని న్నికల ప్రవర్తనా నియమావళి బృందాలు తొలగించారు.

ఇవిఎం ర్యాక్‌లను తనిఖీ చేసిన కమిషనర్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

నగరంలోని అవుట్ డోర్ స్టేడియంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఇవిఎంలను భద్రపరిచే ర్యాక్‌లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కర్నూలు కమిషనర్ ఏ. భార్గవ్ తేజ గురువారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో కర్నూల్ నగరపాలక సంస్థ ఈ షాకీర్ హుస్సేన్, డిఈఈ గిరిరాజు, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా రేణుక

ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు

- వైసిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

నవరత్నాలతో ప్రతి ఇంట్లోనూ సంక్షేమ కాంతులు నిండాయని వైసిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తెలిపారు. గురువారం పట్టణంలోని 18వ వార్డులో వార్డు కౌన్సిలర్ రంగమ్మ, ఇన్‌ఛార్జీ సోమేష్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన నవరత్నాల పథకాలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని తెలిపారు. ఆమె ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనలో అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైసిపిని గెలిపించాలని కోరారు. వ్యాపారులను, ఓటర్లను కలిసి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని వివరించారు. టిడిపి, జనసేన, బిజెపి ఇచ్చే హామీలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాల ఊసే ఉండదని హెచ్చరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే వార్డు పరిధిలో మిగిలిన సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నాయకులు బుట్టా శివనీలకంఠ, బుట్టా ప్రతూల్, వక్ఫ్ బోర్డు జిల్లా ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, ప్రధాన కార్యదర్శి బసరకోడు వీరేంద్ర, పట్టణ అధికార ప్రతినిధి సునీల్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు అబ్రార్, కౌన్సిలర్లు వాహీద్, ఇసాక్, రాజారత్నం, అమాన్, సుధాకర్, ఇన్‌ఛార్జీలు కోటకొండ నరసింహులు, విశ్వనాథ్, చంద్రశేఖర్, నాయకులు ఖిబుల రహంతుల్లా, డీలర్ మధు, గట్టు ఖాజా, జిఎం.బాషా, రజాక్, ఫయాజ్, ఉబేద్ పాల్గొన్నారు.

సామాజిక సేవలో పాలుపంచుకోవాలి

- డీఎస్పీ శివ నారాయణ స్వామి

ప్రజాశక్తి - ఆదోని


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

విద్యార్థి దశ నుంచే సామాజిక సేవలో పాలుపంచుకోవడం అలవర్చుకోవాలని ఆదోని డీఎస్పీ శివ నారాయణ స్వామి తెలిపారు. గురువారం ఆదోనిలోని విశ్వనారాయణ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఎంసెట్ కోచింగ్ కేంద్రాన్ని డీఎస్పీ ప్రారంభించారు. ఎస్ఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. విద్యార్థులు ఎంసెట్ కోచింగ్‌కు రూ.వేలకు వేలు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఉచిత ఎంసెట్ కోచింగ్ నిర్వహించడం ప్రశంసనీయమని తెలిపారు. డివైఎఫ్ఐ మాజీ నాయకులు లక్ష్మన్న, లింగన్న మాట్లాడుతూ... భవిష్యత్తులో మోడల్ ఎంసెట్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల్లో ఉన్న భయాందోళనలు దూరం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఉచిత ఎంసెట్ కోచింగ్‌ను విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్ కుమార్, గౌస్, నాగరాజు, దినేష్, శశి, పవన్ పాల్గొన్నారు.

వైభవంగా చెన్న మాధవస్వామి రథోత్సవం

ప్రజాశక్తి - దేవనకొండ


రథోత్సవంలో పాల్గొన్న బివై.రామయ్య, విరుపాక్షి

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో కొలువైన శ్రీచెన్న మాధవస్వామి రథోత్స వం గురువారం భక్తాదుల మధ్య వైభవంగా సాగింది. స్వామివారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసిపి కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బివై.రామయ్య, వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, ఆలూరు ఎన్నికల పరిశీలకులు, జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ సురేంద్ర రెడ్డి, వైసిపి జిల్లా కోశాధికారి కొత్తకాపు మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ రథోత్సవాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్థానిక సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వైసిపి కోవర్ట్ వద్దు...

- తిక్కారెడ్డి వెంటే ఉంటాం
- నియోజకవర్గ దళితులు, ఎస్సీ సెల్ నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

టిడిపి అభ్యర్థి.. వైసిపి కోవర్ట్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి వద్దని, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి కావాలని నియోజకవర్గ దళితులు, ఎస్సీ సెల్ నాయకులు పేర్కొన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. కోసిగి మండలం పల్లెపాడు, ఐరన్‌గల్లు, సజ్జలగుడ్డం గ్రామాల దళిత సంఘాల నాయకులు మాట్లాడారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటున్న తిక్కారెడ్డికి కాకుండా వైసిపి కోవర్ట్‌కు అధిష్టానం టికెట్ ఇవ్వడం బాధాకరమన్నారు. వైసిపి పాలనలో టిడిపి నాయకులను, కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తున్నా తిక్కారెడ్డి అండగా ఉన్నారని తెలిపారు. ప్రమాద సమయంలో ఆర్థికంగా ఆదుకున్న వ్యక్తిని కాదని రెండు నెలల ముందు పార్టీలోకి వచ్చిన వైసిపి కోవర్ట్‌కు టికెట్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. తాము ఎప్పుడూ తిక్కారెడ్డి వెంటే ఉంటామని, టికెట్ విషయంలో అధిష్టానం పునరాలోచించాలని కోరారు. తిక్కారెడ్డికి టికెట్ ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబుకు బహుమతిగా ఇస్తామని పేర్కొన్నారు. రాఘవేంద్ర రెడ్డికి టికెట్ ఇస్తే తాము పని చేయబోమని చెప్పారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ... 'మీ అండా ఉన్నంత వరకు నేను వెనుకడుగు వేయను. కచ్చితంగా అసెంబ్లీకి పోటీ చేస్తామ'ని హామీ ఇచ్చారు. ఎస్సీ సెల్ నాయకులు విజయ్ కుమార్, ఏబు, రాజాబాబు, సల్మాన్ రాజు, సురేంద్ర, దేవన్న, రాజు, రామయ్య, జనసేన ఏసేపు మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డికి టికెట్ ఇవ్వాలని, లేకపోతే రాజీనామా చేస్తామని హెచ్చరించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, యువనాయకులు మాధవరం కృష్ణమోహన్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు సుజ్ఞానం, ఇజ్రాయేలు, కలుకుంట అబ్రహాం, మంత్రాలయం శివ, నరసింహులు, వందగల్ డీలర్ లింగమూర్తి, బసవలింగప్ప, నాగేష్, యోహాను, దేవదాస్, చిదానంద, నాగన్న, ప్రకాష్, జయన్న, మురవణి యోహాను, లాజర్, చిన్నతుంబలం ఈరన్న, దిద్ది మల్లేష్, సాతనూరు రాజు, కౌతాళం గాబ్రియేల్, శ్రీనివాస్, రాజు, రేవన్న, మారేష్, శాంతిరాజు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - కౌతాళం

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ హెచ్‌జి.వెంకటేష్ కోరారు. గురువారం శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వామి వారి దర్శనార్థం వచ్చే యాత్రికులు, భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఉత్తర రాజగోపురం ముందు భాగాన చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. దేవస్థాన నిత్యాన్నదానశాల సత్రంలో పత్తికొండ గ్రామానికి చెందిన శ్రీనివాసులు సతీమణి మాణిక్యాంబ, మదన గోపాల్ సతీమణి కవిత వారి కుటుంబసభ్యుల దాతృత్వంతో భక్తుల సౌకర్యార్థం రూ.50 వేల విలువ కలిగిన 'వోల్టాస్ వాటర్ కూలర్' ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాతలు పుణ్యక్షేత్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు విరాళాలు అందించి అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని కోరారు. దేవస్థానం పర్యవేక్షకులు జెకె.మల్లికార్జున, కె.వెంకటేశ్వర రావు, రామ్మోహన్ రావు కుమార్, ఆలయ అర్చక సిబ్బంది పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ కమిషనర్

పట్టణ, గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

- ఇఒఆర్‌డికి సిపిఎం వినతి

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు పట్టణ, గ్రామాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని సిపిఎం సీనియర్ నాయకులు కెపి.నారాయణ స్వామి కోరారు. గురువారం ఇఒఆర్‌డి ప్రకాష్ నాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో ఎండలు తీవ్రంగా ఉన్న కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు పట్టణంలోని చెక్ పోస్ట్, పాత, కొత్త బస్టాండ్ దగ్గర, ఎల్లార్తి రోడ్డులో, ఆయా గ్రామాల బస్టాండ్‌లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి షాకీర్, కృష్ణ పాల్గొన్నారు.


ఇఒఆర్‌డికి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

గ్రామగ్రామాన టిడిపి జెండా ఎగరాలి

- టిడిపి నాయకులు

ప్రజాశక్తి - నందవరం

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నందవరం మండలంలో ప్రతి గ్రామాన టిడిపి జెండా ఎగరేసి ఆధిక్యత తీసుకురావాలని టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఖాసీం వలీ కోరారు. మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని జొహరాపురం, చిన్న కొత్తలి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కృషి చేయాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను, గ్రామస్తులను కోరారు. గ్రామాల్లో సమస్యలను తెలుసుకుని, అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు గజేంద్ర రెడ్డి, పరశు రాముడు, బ్రహ్మానంద రెడ్డి, జగన్ రెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జీలు ఈరన్న, వీరేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఏప్రిల్ 15 వరకు ఓటు నమోదుకు అవకాశం

- తహశీల్దార్ పద్మజ

ప్రజాశక్తి - చిప్పగిరి



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 15 వరకు 6 ఫారం ద్వారా ఓటు నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందని, అర్హత ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పద్మజ సూచించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ సమాచారం మేరకు మండలంలో పురుషులు 12,187, మహిళలు 12,208, ఇతరులు 5 మొత్తం 24,400 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన సూచనలను తప్పనిసరిగా పాటించి తీరాలన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తీసువడానికి సిఫారసు చేస్తామని హెచ్చరించారు. సీనియర్ అసిస్టెంట్ మధు స్వామి పాల్గొన్నారు.

జేబు దొంగలు అరెస్టు


నిందితులతో ఉన్న పోలీసులు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలోని మున్సిపల్ స్కూలు మైదానం సమీపంలో దొంగతనానికి పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఆదోని టూ టౌన్ సిఐ గోపి తెలిపారు. గురువారం ఆదోని టూటౌన్ పోలీసు స్టేషన్‌లో దొంగలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సిఐ గోపి మాట్లాడారు. ఆదోనిలోని రోషన్ లాడ్జికి ఎదురుగా ఉన్న వెంకటేశ్వర టీ షాప్ దగ్గర తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన అమాస శ్రీను, మునిరాజాను అరెస్టు చేసినట్లు తలెఇపారు. వారి వద్ద నుంచి రూ.38 వేలు స్వాధీనం చేసుకొని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు వెల్లడించారు. ఆదోని టూ టౌన్ ఎస్ఐ, వన్‌టౌన్ సిఐ, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపితోనే అభివృద్ధి

- మాజీ ఎమ్మెల్యే బీవీ



ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజా సంక్షేమం టిడిపితోనే సాధ్యమని, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించడం చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 5వ వార్డులో మాజీ కౌన్సిలర్ రంగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. వార్డులోని ప్రతి ఇంటికీ తిరిగి ఆప్యాయంగా పలుకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మోసాలను వివరించారు. ఉమ్మడి టిడిపి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

నందవరం మండలం నాగలదిన్నె గ్రామానికి చెందిన వైసిపి నాయకులు వడ్డే శ్రీనివాసులు, బలిజ శేఖర్, దాసరి నరసింహులు, వడ్డే భీమన్న, వడ్డే బాలరాజు, వడ్డే రంగస్వామి, వడ్డే ఎల్లప్ప, వడ్డే వీరేష్, వారి అనుచరులు సుమారు 100 మంది బీవీ.జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరిన వారు మాట్లాడుతూ... 2019 ఎన్నికల ముందు 'అన్నోస్తాడు. మంచి రోజులు వస్తాయ'ని చెప్పిన మాటలు నమ్మి వైసిపికి ఓట్లు వేశామని, వైసిపికి అధికారం కట్టబెడితే అన్న ఆచూకీ లేదని, మంచి రోజుల జాడా కనబడలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తుగ్లక్ పాలనతో విసిగి వేశారి టిడిపి ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. వీరికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

ఓట్లు అడిగే దమ్ముందా..?

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

'జగన్ పేరు చెప్పడం మాని.. మీ పేరు చెప్పి ఓట్లు అడిగే దమ్ముందా' అని వైసిపి ఎమ్మెల్యేలకు ఉమ్మడి టిడిపి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి సవాల్ విసిరారు. గురువారం స్థానిక దుద్ది గ్రామానికి వెళ్లే రోడ్డులో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలతో పరిచయ సభ ఏర్పాటు చేశారు. చింతలగేని నర్సిరెడ్డి అధ్యక్షతన చూడి ఉలిగయ్య, ముత్తు రెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, తోవి రామకృష్ణ, ఎన్.రామకృష్ణా రెడ్డి, సురేష్ నాయుడు ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీసీలు అభివృద్ధి చెందాలంటే టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. కొంత మంది చెడు ప్రయత్నాలను తిప్పికొట్టాలని కోరారు. ఒక్కరోజు వేసే ఓటు మనల్ని ఐదేళ్లు కాపాడుతుంద న్నారు. ఒక ఓటు ఎమ్మెల్యేకు, మరో ఓటు ఎంపీకి వేసి, వేయించి టిడిపిని గెలిపించు కుందామని తెలిపారు. కోవర్టు అని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటామ న్నారు. రాఘవేంద్ర రెడ్డిని అసెంబ్లీకి తప్పకుండా పంపు తామన్నారు. ఈ ఎన్నికల్లో ఓటును ఆషామాషిగా తీసుకోవద్దని, రాఘవేంద్రరెడ్డి తో పాటు మనందరం కూడా అభ్యర్థులమేనని తెలిపారు. యువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి, సొట్టయ్య, షోరూం వీరేష్, వాల్మీకి మధు, జనసేన మధు, హనుమేష్, సిద్ధాప్పన్న, ఎరిగేరి రామలింగ పాల్గొన్నారు.


కోసిగిలో అభివాదం చేస్తున్న నాయకులు

మంత్రాలయం : టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం ద్వారా ప్రచారం చేపట్టారు. స్థానిక గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం మండలంలోని స్వగ్రామం మాధవరం నుంచి ప్రచారం మొదలు పెట్టారు. టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా బరిలో ఉన్న రాఘవేంద్ర రెడ్డి తన సోదరులు రఘునాథ్ రెడ్డి, కుమారుడు రాకేష్ రెడ్డితో కలిసి మాధవరం గ్రామంలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ప్రజలకు బీసీ డిక్లరేషన్ గురించి, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటి మహిళా రాఘవేంద్ర రెడ్డికి విజయతిలకం దిద్ది 'విజయం మీదే' అన్న అంటూ ఆశీర్వదించారు. ఎంపిటిసి కురువ ఈరన్న, హుసేన్ ఆలం, కౌలిట్లు, భీమారెడ్డి, రామయ్య, శివ, వీరేష్, హనుమంతు, తిమ్మా, నాగిరెడ్డి, నల్లారెడ్డి, రమేష్, ఉస్సేని పాల్గొన్నారు.


మంత్రాలయంలో ప్రచారం నిర్వహిస్తున్న రాఘవేంద్ర రెడ్డి

రమణీయం ఉచ్చవీరప్ప రథోత్సవం

ప్రజాశక్తి-ఆలూరు

మండలంలోని పెద్దహోతూరు గ్రామాల్లో వెలసిన శ్రీఉచ్చవీరప్ప తాత, శ్రీచలువప్ప తాతల రథోత్సవం రమణీయంగా సాగింది. గురువారం ఉదయం ఉచ్చవీరప్ప తాత దేవాలయంలో గణపతి పూజ, సర్వదేవత పూజ, సుదర్శన హోమం, పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి వంటి ప్రత్యేక పూజలను అర్చకులు సిద్ధయ్య స్వామి, చంద్రమౌళి స్వామి నిర్వహించారు. రథోత్సవం సంద ర్భంగా స్వామి వారికి ప్రత్యేక పుష్పాలం కరణ చేశారు. మరకట్టు గ్రామంలో వెలసిన శ్రీచలువప్ప తాతను పల్లకిలో ఊరేగింపుగా పెద్దహోతూరు ఉచ్చ వీరప్ప తాత దేవాలయానికి చేరుకొన్నారు. రాత్రి 7 గంటలకు వేలాది మంది భక్తుల నడుమ అన్నదమ్ములు అయిన శ్రీచలువప్ప తాత, ఉచ్చవీరప్ప తాతల రథోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామివార్ల రథోత్సవం తిలకించేందుకు ఆంధ్ర, కర్ణాటక భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా సిఐ వెంకటేశ్వర్లు బందోబస్తు ఏర్పాటు చేశారు.



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- వైసిపి నాయకులు ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వైసిపి నాయకులు వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. గురువారం ఎమ్మిగనూరు పట్టణంలోని భీమా నిలయంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు పెద్దకడబూరు మండలం నాగలాపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు రామాంజనేయులు, పెద్ద నల్లా రెడ్డి, చిన్న నల్లా రెడ్డి, నాగయ్య, గురజాల ఈరన్న, ఓబులేసు, రంగన్న, హనుమంతులు వైసిపిలో చేరగా... వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.


మాట్లాడుతున్న ప్రదీప్ రెడ్డి


విజేతలకు నగదు అందజేస్తున్న నిర్వాహకులు

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - కోసిగి

మండలంలోని జంపాపురం గ్రామంలో వెలిసిన శ్రీబసవేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా గురువారం ఇసుక బస్తా, గుండు ఎత్తు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహలకులు జి.బసవరాజు, ఈరన్న మాట్లాడారు. బి.మారెప్ప 180 కిలోల ఇసుక బస్తాన్ని ఎత్తి విజేతగా నిలిచారని, పరశురాం నాయక్ 175 కిలోల బస్తాను ఎత్తి రెండో స్థానంలో నిలిచారని తెలిపారు. మొదటి బహుమతి రూ.5,016 ఉమ్మడి టిడిపి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి, రెండో బహుమతిని రూ.3,016లను రామకృష్ణారెడ్డి అందజేశారని చెప్పారు. గుండు ఎత్తే పోటీల్లో గెలుపొందిన వారికి కోసిగి మాజీ సర్పంచి ముత్తారెడ్డి రూ.5,016ను, రెండో బహుమతి టిడిపి టౌన్ ప్రెసిడెంట్ చింతలాగేని నర్సారెడ్డి రూ.3,016 అందజేసినట్లు తెలిపారు.

దళిత బహుజన రాజ్యాధికారం రావాలి

- బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి

ప్రజాశక్తి - ఆదోని

రాయలసీమలో దళిత బహుజన రాజ్యాధికారము రావాలని వక్తలు తెలిపారు. గురువారం ఆదోనిలోని బీసీ ఫెడరేషన్ కార్యాలయంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి పగడాల కోదండ, రాయలసీమ ప్రజా సమితి పార్టీ నాయకులు గజ్జల ప్రభాకర్, కర్నూలు పోతన్న, బీసీ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు పి.సాయిబాబా, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.షేక్షావలీ, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి నాగరాజు, బిడిఎస్ఎఫ్, నాయకులు పి.రమేష్ మాట్లాడారు. శాసించే స్థాయికి రావాలని కోరారు. నీళ్లు, నిధులు, నియామకాలు, ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని తెలిపారు. రాయలసీమ రాజకీయ పార్టీల నిర్లక్ష్యంతో దగా పడిన రాయలసీమను ప్రత్యామ్నాయ రాజకీయాల ద్వారా అభివృద్ధి చేయాలని చెప్పారు. ఆదోని రెవెన్యూ డివిజన్‌ను ఆదోని జిల్లాగా ప్రకటించాలని, తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మూడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం ఆదోని విద్యాభివృద్ధి కోసం ఆదోనిలో యూనివర్సిటీ స్థాపించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా డిమాండ్లు సాధించే వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. బీసీ ఫెడరేషన్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పక్రుద్దీన్, గౌరవ సలహాదారులు ధనాపురం శేషన్న, తాలూకా గౌరవ సలహాదారులు కపటి వీరభద్ర, బి.రాముడు, ఆదోని పట్టణ అధ్యక్షులు డాక్టర్ వీరేష్, బెస్త సంఘం నాయకులు ప్రకాష్, కల్యాణ్, బిడియస్ఎఫ్ నాయకులు చంద్రశేఖర్, రజక సంఘం నాయకులు పాండురంగ, వీరేష్ పాల్గొన్నారు.


అభివాదం చేస్తున్న నాయకులు





మాట్లాడుతున్న నాయకులు

ఇవిఎంల పనితీరుపై సంపూర్ణ అవగాహన ఉండాలి

- మాస్టర్ ట్రైనర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పోలింగ్ రోజు ఈవీఎంల పనితీరుపై సమస్యలు తలెత్తకుండా సంపూర్ణ శిక్షణ పొంది పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణ నివ్వాలని జిల్లా స్థాయి మాస్టర్లను మాస్టర్ ట్రైనర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాలులో ఈవీఎంల పనితీరుపై జిల్లా, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్ల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్వో ఎ. పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులు ఇవిఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ ల పనితీరుపై సంపూర్ణ శిక్షణ పొందాలని జిల్లా, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లను ఆదేశించారు. ఇవిఎం మాన్యువల్‌ను క్షుణ్ణంగా చదివి ఏ చిన్న సందేహం వున్నా... అడిగి తెలుసుకుని నియోజకవర్గ స్థాయిలో పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణ నివ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఇవిఎంలలో తరచూ వచ్చే తప్పిదాలపై పూర్తిస్థాయి దృష్టి సారించి ఒకటికి రెండు సార్లు అడిగి తెలుసుకుని శిక్షణ నిచ్చేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఇవిఎంల పనితీరుపై అవగాహన లేకపోవడం వల్లే 50 శాతం సమస్యలు వస్తాయన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. శిక్షణ తరగతులను అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహ నను ఏర్పర్చుకోవాలన్నారు. ఇదివరకు ఎన్నికల విధులు నిర్వర్తించిన వారు సైతం ట్రైనింగ్ క్లాసులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధ నల గురించి స్పష్టంగా తెలుసుకొని జాగ్రత్తగా విధులు నిర్వర్తిస్తే ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండదన్నారు. ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించిన అనంతరం తప్పనిసరిగా ఇన్ఫర్మేషన్ మొత్తం క్లియర్ చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను మొదటి రాండమైజేషన్ పద్ధతిలో అసెంబ్లీ నియోజకవర్గాలకు, రెండవ రాండమైజేషన్ పద్ధతిలో పోలింగ్ కేంద్రాలకు కేటాయిస్తామని కలెక్టర్ వివరించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ రోజున ఇవిఎంల పనితీరుపై సెక్టోరల్ అధికారులు, పోలింగ్ అధికారులకు సరైన అవగాహన లేకపోతే సమస్యలు వస్తాయని స్పష్టం చేశారు. ఈవీఎంల పనితీరుపై వున్న ఫోబియోను విడనాడి అవగాహన పెంపొందించుకొని పోలింగ్ అధికారులకు శిక్షణ నివ్వాలన్నారు. ఇవిఎంలోని విభాగాలు పనితీరును స్పష్టంగా తెలుసుకోవాలన్నారు. అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కామేశ్వరరావు ఇవిఎంల పనితీరుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించడంతోపాటు శిక్షణకు హాజరైన ప్రతి ఒక్కరి చేత ఆపరేట్ చేయించి శిక్షణను ఇచ్చారు.



ఈవీఎంల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

బిజెపితో పొత్తు రాష్ట్రానికి నష్టం : సిపిఎం

ప్రజాశక్తి -పాములపాడు

బిజెపితో తెలుగుదేశం, జనసేన పార్టీలు పొత్తు పెట్టుకోవడం రాష్ట్రానికి మరణ శాసనం లాంటిదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.యేసు రత్నం, సీనియర్ నాయకులు ఎ.రాజశేఖర్‌లు అన్నారు. గురువారం పాములపాడులోని సిపిఎం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం ఎస్సార్ రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన మతోన్మాద బిజెపితో టిడిపి, జనసేన పొత్తు పెట్టుకోవడం విశ్వాస ఘాతుకానికి పాల్పడటమేనని విమర్శించారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వకుండా నిరాకరించిన బిజెపితో భాగస్వామిగా ఎన్‌డిఎలో చేరుతున్నామని చంద్రబాబు ప్రకటించడం తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమేనని అన్నారు. రాష్ట్ర ప్రజలతో తిరస్కరించబడిన బిజెపితో ఎందుకు పొత్తు పెట్టుకున్నారో టిడిపి రాష్ట్ర ప్రజలకు సంజాయిషీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు దేశమంతా తిరిగి బిజెపి విద్రోహాన్ని, మతోన్మాదాన్ని ఎండగట్టారని, ఇప్పుడు అదే బిజెపితో కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి నమ్మబలకడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. మత విద్వేషాలు రగిలించి మైనార్టీల మీద దాడులు చేస్తున్న బిజెపితో కలిసి మైనార్టీలను ఎలా ఆదుకుంటున్నారని, దళితులకు ఏం సమాధానం చెబుతారని, దళిత, ఆదివాసీ, బలహీన వర్గాలను ఎలా ఉద్ధరిస్తారని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంటును మూసేయడానికి శ్రమ పడుతున్న బిజెపితో కలసి రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దుతామంటే తెలుగు ప్రజలు ఎలా నమ్ముతారని అన్నారు. టిడిపి బిజెపికి పూర్తిగా లొంగిపోయి ఆ పార్టీ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని చెప్పారు. అనేక రాష్ట్రాల్లో అనుభవాలను చూస్తే బిజెపితో పొత్తు ధృతరాష్ట్రుడి కౌగిలి వంటిదేనని రుజువైందని, బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించలేదన్నారు. కొత్తగా రాష్ట్రానికి ఎలాంటి ఎలాంటి పరిశ్రమలు రాలేదని, కడప ఉక్కు పరిశ్రమకు నిధులు కేటాయించలేదని చెప్పారు. వెనుకబడిన జిల్లాలను ఆదుకోలేదని, లక్షలాది పరిశ్రమలను మూసివేసి నిరుద్యోగ సమస్యను పెంచిందని విమర్శించారు. ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు. వైసిపి, టిడిపి, జనసేన సిఎఎపై వైఖరి ఏమిటో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో ఈ ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. సంక్షేమం అంటూనే రాష్ట్ర ప్రజలను పీల్చి పిప్పి చేసిందని, అధికార యావ తప్ప ప్రజా సంక్షేమం ప్రభుత్వాలకు పట్టడం లేదని విమర్శించారు. ఇప్పుడు జరిగే ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకున్న పార్టీలను, దానికి అనుకూలంగా వ్యవహరిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించాలని, లౌకిక శక్తులను, వామపక్షాలను గెలిపించాలని కోరారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి స్వామన్న, రామేశ్వరరావు, బాలయ్య, బాల యేసు, రమణమ్మ, అంజలి, ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామకృష్ణ కళాశాలలో రాష్ట్ర స్థాయి కామర్స్ ఫెస్ట్

ప్రజాశక్తి - నంద్యాల

శ్రీ రామకృష్ణ డిగ్రీ (ఆటోనమస్) కాలేజీలో గురువారం రాష్ట్ర స్థాయి ఫెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ డిగ్రీ (అటానమస్) కళాశాల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణారెడ్డి, వి. దొరస్వామి రైల్వే సూపర్డెంట్ ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థనా గీతం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ అందిస్తున్న కోర్సులతో విద్యార్థులను మంచి బ్యాంక్, సీఏ ఉద్యోగులుగా తీర్చిదిద్దేందుకు యాజమాన్యం, అధ్యాపకులు తమ వంతు కృషి చేస్తున్నారన్నారు. నూతన టెక్నాలజీలు, ట్రెండింగ్, విద్యార్థులకు వాణిజ్య రంగంలో మార్పులు. ఇ-కామర్స్, ఇ-బ్యాంకింగ్, ఆన్‌లైన్ బ్యాంకింగ్, జిఎస్‌టి వంటి వాణిజ్యంలో వివిధ రంగాలను ఆయన వివరించారు. కళాశాలలో విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు వివిధ వేదికలను కల్పిస్తుందన్నారు. కొత్త ట్రెండ్‌లు, కామర్స్‌లోని కోర్సుల గురించి ఆయన తన ప్రసంగాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వి. దొరస్వామి రైల్వే సూపర్డెంట్ వృత్తిలో వృద్ధి సాధించడం ఎలా అనే అంశంపై ప్రసంగించారు. కన్వీనర్ డాక్టర్ డి పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మక, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ యంగ్ కామర్స్ ఫెస్టు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా, కర్నూలు జిల్లాలో ఉన్న ఎనిమిది కళాశాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వాణిజ్య శాస్త్రానికి సంబంధించి క్విజ్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, కల్చర్ ఆక్టివిటీస్ వంటి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి వాల్డిక్షన్‌లో విజేతలకు డాక్టర్ జి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. రామకృష్ణ రెడ్డి , ప్రిన్సిపల్ సుబ్బయ్య కే.మహేశ్వర గుప్తా, రత్నారెడ్డి, ప్రసాద్, వాణిజ్య శాస్త్ర, మేనేజ్మెంట్ విభాగ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభిస్తున్న దృశ్యం

బలహీన వర్గాలకు అండగా నిలుస్తాం

- మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలో అల్పసంఖ్యాక, ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాలకు శిల్పా కుటుంబం ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని, ఎటువంటి అవసరాలు వచ్చినా ఎల్లవేలలా సహకారం అందిస్తామని మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్బీఐ కాలనీకి చెందిన 50 రజక సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు రాష్ట్ర బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్ష్యంలో వైసీపీలో చేరారు. వీరందరికి పార్టీ కండు వాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 28వ తేది నంద్యాల పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నిర్వహించనున్న సభను విజయ వంతం చేయాలని కోరారు. అల్పసంఖ్యాక, బడుగు, బలహీన వర్గాలకు వైఎస్సార్సీపీ అండగా నిలిచిం దని, అన్ని సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్ర మాలను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి పాలన, నంద్యాలలో శిల్పా రవి ఛంద్ర కిషోర్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన రజక సామాజిక వర్గానికి చెందిన 50 కుటుంబాలు వైఎస్సార్సీపీ శిల్పా కుటుంబంలో చేరడం సంతోషంగా ఉంద న్నారు. శిల్పా కుటుంబం ఎల్లప్పుడు అండగా నిలు స్తుందని పేర్కొన్నారు. భవిషత్తులో జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారులో వెంకటరమణ, ఎల్లయ్య, వెంకట రాముడు, సుబ్బ రాయుడు, రాముడు, నాగరాజు, వెంకటేశ్వర్లు, రంగన్న, శ్రీనివాసులు, వెంకటరమణ, చిట్టిబాబు, దిబ్బన్న, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిన రజక కుటుంబాలు



జ్వాల నరసింహ స్వామికి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

వేణుగోపాల స్వామి అలంకారంలో జ్వాలా నరసింహుడు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలం నరసింహస్వామి సన్నిధిలో బ్రహ్మోత్స వాలు 46వ పీఠాధిపతి ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం ఎగువ అహోబిలంలో శ్రీ భూదేవేరులతో వేణుగోపాల అలంకారంలో చిన్నికృష్ణునిగా కొలువైన జ్వాల నరసింహ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి జ్వాల నరసింహ స్వామి పొన్నచెట్టు వాహనంపై కొలువుదిరి భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. దిగువ అహోబిలంలో జరిగిన బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా గురువారం మోహిని అలంకారంలో ప్రహ్లాద వరద స్వామి అలరించారు. మోహిని అలంకారంలో ఉన్న ప్రహ్లాద వరద స్వామి వారిని పల్లకిలో కొలువుంచి ఆలయం వద్ద నుంచి అహెూబిలం మఠం వద్దకు ఊరేగింపు నిర్వహిం చారు. అక్కడ పీఠాధిపతి పూజలు చేసి స్వామివారికి పట్టు వస్త్రం సమర్పించారు. అనంతరం నవనారసింహులలో ఒకరైన చత్రవట నరసింహస్వామి ఆలయానికి వేంచేశారు. రాత్రి ప్రహ్లాద వరద స్వామి శరభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో జిపిఏ సంపత్, ఓఎస్డి శివప్రసాద్, కమ్యూనికేషన్ ఆఫీసర్ సేతు రామన్ తదితరులు పాల్గొన్నారు.

30 కుటుంబాలు వైసిపిలో చేరిక



ఎమ్మెల్యే సమక్షంలో వైసిపిలో చేరుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - అవుకు

పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో అవుకు పట్టణంలోని 30 గిరిజన కుటుంబాలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో టిడిపిని వీడి వైసీపీలో చేరాయి. గురువారం అవుకు చెందిన రసూల్ నాయక్, జనార్ధన్ నాయక్, భీముడు నాయక్ వెంకటేష్ నాయక్, రాముడు నాయక్, ఎం రాముడు నాయక్, ఎం వెంకటేష్ నాయక్, ఎం లక్ష్మి దేవి బాయ్, ఎం లక్ష్మీబాయి, ఎం దేవి భాయి, ఎన్ శంకరమ్మ భాయి, లక్ష్మీబాయి, ఎన్ రమణి భాయి, సోమ్లా భాయి, దేవి భాయి నాగమ్మ భాయి, హుసెని భాయి,హుస్సేన్ నాయక్, వెంకటేశ్వర భాయి, దాని భాయి, ఎస్ లక్ష్మీబాయి, రాముడు నాయక్ తదితరులకు ఎమ్మెల్యే కాటసాని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి పేదవానికి పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఎన్నికల్లో వైసిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, బలిజ సంఘం అధ్యక్షుడు రామన్న, సింగనపల్లె పుల్లారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంపెంటలో ఎంసిసి టీమ్ తనిఖీ

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో సార్వత్రిక ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ టీం అధికారిని ఎంపీడీవో సరస్వతి తనిఖీలు చేశారు. ఎన్నికల కోడ్ నియమాలను ఎవరూ అతిక్రమించరాదని గ్రామ ప్రజలకు సూచించారు. రాజకీయ పార్టీలు సైతం ఎన్నికల కోడ్ నియమాలను పాటించాలని తెలిపారు. పార్టీల ఫ్లెక్సీలు ఉంచకూడదన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి తిప్పన్న, వీఆర్వో పాల్గొన్నారు.



కవులను కాపాడుకున్నప్పుడే సమాజ శ్రేయస్సు

తెలంగాణ ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

ప్రజాశక్తి - పాణ్యం

కవులను కాపాడుకున్నప్పుడే సమాజ శ్రేయస్సు జరుగుతుందని ప్రముఖ కవి గాయకుడు, రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, తెలంగాణ ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా గోరటి వెంకన్న విచ్చేసి మాట్లాడారు. జాషువా, కృష్ణశాస్త్రి, విశ్వనాథ సత్యనారాయణ, బండి నారాయణ, కట్టమంచి రామలింగారెడ్డి వంటి కవులే కాకుండా వాజ్‌పేయి, పీవీ నరసింహారావు వంటి రాజకీయ ప్రముఖులు తమ కవిత్వంతో సామాజిక చైతన్యం తెచ్చారని పేర్కొన్నారు. తను కరిగిపోయి ఇతరులకు వెలుగు చూపించేదే కవిత్వమన్నారు. కవులు నిరంతరం కష్టజీవులని తెలిపారు. ఆకలి దప్పులను తీర్చి కడుపు నింపేలా చేసేదే కవిత్వ హృదయం అన్నారు. తెలుగు సాహిత్యం ఎంతో గొప్పదన్నారు. 'నీ లోపల దీపం వెలిగించుకోవడమే నిజమైన కవి హృదయం' అని చెప్పారు. బాధ తప్ప హృదయాలకు ఊరట కలిగించేలా కవిత్వం ఉండాలన్నారు. తను బతుకుతూ ఇతరులను బతికించేదే భారతీయ ధర్మం అన్నారు. అనంతరం వివిధ భాషల్లో ప్రచురించిన కవితా పరిశోధనల సంపుటిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థులకు ఇప్పటివరకు రెండు రాష్ట్రాల నుంచి స్కాలర్‌షిప్‌లు అందడం లేదని ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యను తెలంగాణ గవర్నర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం గోరటి వెంకన్నను కళాశాల చైర్మన్ డాక్టర్ మిద్దె శాంతి రాముడు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ జయ చంద్ర ప్రసాద్‌లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాత డాక్టర్ ప్రతిమ రాయ్, హెచ్ఒడి డాక్టర్ కౌసర్ భాష, కన్వీనర్ డాక్టర్ సునీత కోఆర్డినేటర్ డాక్టర్ గోపికృష్ణ, రామిరెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కవితా పరిశోధనల సంపుటిని ఆవిష్కరిస్తున్న గోరేటి వెంకన్న తదితరులు

'శిల్పా' పాలన నుండి త్వరలో విముక్తి

- ఆర్యవైశ్యుల అభివృద్ధికి కట్టుబడి ఉంటా

- టిడిపి అభ్యర్థి ఎన్‌ఎండి ఫరూక్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యుల అభివృద్ధికి కట్టుబడి ఉందని మాజీ మంత్రి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్‌ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వైసీపీకి చెందిన తిరువీధి ప్రసాద్, తిరువీధి మణికంఠ, వారి కుటుంబ సభ్యులతో 4,11 వార్డుకు చెందిన 300 మంది వైసిపి నాయకులను కలుపుకొని టిడిపిలో చేరారు. వారికి ఎన్‌ఎండి ఫరూక్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తులసి రెడ్డి, ఏవిఆర్ ప్రసాద్, నంద్యాల టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్‌ఎండి ఫిరోజ్‌లు టిడిపి కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్‌ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో వైసీపీ ఖాళీ అవడం ఖాయమని టిడిపి నిండుకుండలా కళకళలాడుతుందన్నారు. శిల్ప కుటుంబాన్ని నమ్మి మోసపోయిన వారే శిల్పా కుటుంబాన్ని కొండ సుంకేసులకు పంపుతారని నంద్యాల లో ఆర్యవైశ్య కుటుంబాలు కోట్లు విలువ చేసే స్థలాలు ఉన్నాయని ఎన్నో స్థలాలను వారు స్వచ్ఛందంగా స్కూళ్లకు, కాలేజీలకు, ఆసుపత్రులకు ఇచ్చారని కానీ శిల్పా కుటుంబం ఒక సెంటైనా ఇచ్చిందని ప్రశ్నించారు. శిల్పా సహకారంతో ఆర్యవైశ్యుల వ్యాపారాలకు దెబ్బతీస్తుందని అలాగే మున్సిపల్ ఎన్నికలలో ఒక ఆర్యవైశ్యుడు నిలబడితే వారిని పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేశారన్నారు. తిరువీధి కుటుంబ సభ్యులు 20 సంవత్సరాలుగా శిల్పా కుటుంబాన్ని నమ్ముకొని ఉంటే వారికి మొండి చేయి చూపించారన్నారు. ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే నంద్యాలను అభివృద్ధి చేయడంలో ముందుంటా అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగార్జున, మాజీ కౌన్సిలర్లు చింతల సుబ్బ రాయుడు, హనీఫ్, నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు ముని యార్ ఖలీల్, జనసేన నాయకులు విశ్వనాథ్, నంద్యాల మండల నాయకులు, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




టిడిపిలో చేరిన ఆర్య వైశ్యులు తిరువీది ప్రసాదు, తీరువిది మణికంఠ తదితరులు

'బిసి' సమక్షంలో టిడిపిలోకి చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంజామల మండలం ఆర్ లింగందిన్నె గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన ఉప సర్పంచ్ లత, ఆమె భర్త అన్నెం పరమేశ్వర రెడ్డి, అన్నెం వెంకటసుబ్బా రెడ్డి ఆధ్వర్యంలో వార్డు మెంబెర్లు యాకుబ్, రాజశేఖర్, లక్ష్మి , వైసీపీ నాయకులు సూలం గురవయ్య, మూరబోయిన వెంకటేశ్వర్లు, మూరబోయిన శేఖర్, భీముడు, జమిని బాషా, అహ్మద్ హుస్సేన్, ఎర్ర బాషా, షరీఫ్, మేకల ఏసు, మేకల సత్యం, కిషోర్, సత్యం, ఎరుకల సురేష్, ఎరుకల సంజీవ్, మాదిగ సుబ్బా రాయుడు, మాదిగ చిన్న ఓబన్న, మాదిగ నాగేష్, కుంటి ఓబులేసు లతో పాటు 80 కుటుంబాల వైసీపీని వీడి గురువారం నాడు టిడిపిలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ హ యాంలో జరిగిన అభివృద్ధి తప్ప వైసీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని తుంగలోకి తొక్కిందని విమర్శించారు. వేల మంది నిరుద్యోగులు అభివృద్ధి లేక, పరిశ్రమలు రాక ఉద్యోగాలు లేక యువత నిరుద్యోగులు గా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 50 రోజుల్లో ఎన్నికలు వస్తున్నాయని టీడీపీ పార్టీకి అవకాశం ఇవ్వాలని బీసీ జనార్దన్ రెడ్డి కోరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీసీ జనార్దన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని, జనార్దన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **45 కుటుంబాలు చేరిక :** పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయంలో 45 కుటుంబాలు టిడిపిని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరాయి. టిడిపి నాయకులు ఐవి పక్కిరా రెడ్డి ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలం, నందిపాడు గ్రామంనికి చెందిన వైసీపీ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, గొల్ల బాలయ్య, తిరుమల రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, గుర్రప్ప, చాకలి రాముడు, ఓభాన్న, గొల్ల శ్రీరామ్, బలిజ రమణయ్య, భోయ మద్దిలేటి, బొడ్డుబోయిన సుబ్బ రాయుడు, జి. రాముడు, వెంకట రామి రెడ్డి, చాకలి మధు, దారా రాజా శేఖర్, గొల్ల గోవింద్, బాలుడులతో పాటు 45 కుటుంబాలు వైసిపిని టీడీపీలో చేరారు.బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీలో చేరిన ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు.



బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రయాణికుల సౌకర్యార్థము ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిచేందుకు ప్రయాణికుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు ఈ నెల 22వ తేదీన ఉదయం 11 గంటల నుండి 12 వరకు నంద్యాల డిపో నందు "డయల్ యువర్ డియం ప్రోగ్రాం" నిర్వహించబడునని ఆర్టిసి డిపో మేనేజర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల సమస్యలు ఏవైన వుంటే నంద్యాల డిపో మేనేజరు సెల్ నం. 9959225800 కు తెలపాలని ప్రకటనలో పేర్కొన్నారు.



నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగు

- అర్జున్ రెడ్డి

ప్రజాశక్తి - డోన్

సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు ప్రవేశపెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి తనయుడు అర్జున్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబు రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి కలిసి రెండో వార్డులో బుగ్గన అర్జున్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివద్ధిని ఇంటింటికి వెళ్లి వివరించారు. మెరుగైన సంక్షేమం పాలన కోసం వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. అవ్వ, తాతల ఇక్కట్లను దృష్టిలో ఉంచుకొని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతినెల ఒకటో తేదీన ఇంటి దగ్గరికి పెన్షన్లు అందజేశారని అన్నారు. ఎన్నికల్లో వైఎస్ఆర్సిపికీ పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు రుద్రవరం నారాయణ, సచివాలయ కన్వీనర్ చంద్రశేఖర్, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మురళీకృష్ణ. నాగిరెడ్డి, మధు రామనాయుడు. తదితరులు పాల్గొన్నారు.

భక్తునికి పర్సు అప్పగింత

ప్రజాశక్తి - మహానంది

మహానంది పుణ్యక్షేత్రంలోని స్వామివారి దర్శనానికి వచ్చి జారవిడుచుకున్న పర్సును భక్తునికి ఆలయ అధికారులు అప్పగించారు. గురువారం తెలంగాణా రాష్ట్రం నుంచి నరసింహ అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలసి మహానంది క్షేత్రానికి వచ్చారు. పెద్ద కోనేరు వద్ద కారు బీగాలతో పాటు, నగదుతో వున్న పర్సును పొగోట్టుకున్నాడు. అది గమనించిన వేరొక భక్తులు హోంగార్డు బాలుడుకు పర్సు, బీగాలను అప్పగించారు. మైకులో విషయం చెప్పడంతో బాధితుడు సమాచార కేంద్రానికి చేరుకున్నాడు. ఈఓ చంద్రశేఖర రెడ్డి ఆదేశాల మేరకు టెంపుల్ ఇన్స్పెక్టర్ రామ శివ ఆధ్వర్యంలో కారు బీగాలతో పాటు, నగదుతో ఉన్న పర్సును భక్తునికి అప్పగించారు. బాధితుడు దేవస్థానం అధికారులతో పాటు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



భక్తునికి పర్సు అందజేస్తున్న దృశ్యం

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న ఎస్వీ జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని కుమ్మరి కొట్టాలలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో నలుగురు సర్వంకోల్పోయిన బాధితులకు విజయ మిల్క్ డెయిరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి ఆర్థికసాయం అందజేశారు. అగ్నిప్రమాదంలో షేక్ బాష, వెంకటలక్ష్మమ్మ, ఆదిలక్ష్మమ్మ, మహేష్ లకు చెందిన గుడిసెలు అగ్నికి ఆహుతి అయిన విషయం తెలిసి స్పందించిన విజయ మిల్క్ డెయిరీ చైర్మన్ ఎస్.వి జగన్మోహన్ రెడ్డి ఆళ్లగడ్డలోని తన స్వగృహంలో గురువారం బాధితులకు ఒక్కొక్కరికి రూ.5 వేల ప్రకారం నలుగురికి రూ.20వేలు అందించారు. ఈ సందర్భంగా ఎస్వీ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి ద్వారా బాధితులకు మరింత సాయాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు. బాధితులు అధైర్యపడవద్దని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని సూచించారు. బాధితులకు ఏ ఇబ్బ ంది వచ్చిన తన దృష్టికి తెస్తే స్పందించేందుకు సిద్ధంగా ఉంటానని జగన్ మోహన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కౌన్సిలర్ నరసింహులు, రాజారెడ్డి, శేఖర్ రెడ్డి, సిద్ధం రెడ్డి భాస్కర్ రెడ్డి, చక్రపాణిరెడ్డి, ఎస్వీ ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో వ్యక్తికి జైలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన దండు గోపాలకృష్ణ అనే వ్యక్తికి హత్యయత్నం కేసులో 5 సంవత్సరాల జైలు శిక్ష రూ 10వేల జరిమానా కోర్టువిధించినట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఆయన మాట్లాడుతూ 2017 సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన వెంకటరమణ అనే వ్యక్తిపై డబ్బుల విషయంలో హత్యయత్నానికి పాల్పడడంతో అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కేసుకు సంబంధించి కేసు విచారణ అనంతరం జడ్జి శైలజ5 సంవత్సరాల జైలు శిక్ష రూ 10వేల జరిమాన విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు.

ఒరిగిన విద్యుత్ స్తంభం

- పట్టించుకోని అధికారులు



పొలంలో ఒరిగిన విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల మండల పరిధిలోని భీమవరం గ్రామ పొలంలో విద్యుత్ స్తంభం ఏళ్ళ తరబడి ఒరిగి పడి పోయే స్థితిలో ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకొక పోవడం దురదృష్ట కరమని దారిన వెళ్లే ప్రజలు వాపోతున్నారు. నంద్యాల పట్టణ శివారులోని నందమూరి నగర్‌లోని 33 కెవి సబ్ స్టేషన్ నుండి భీమవరం, కొత్తపల్లె గ్రామాలకు 11కెవి విద్యుత్ సరఫరా జరుగుతుంది అలాంటి స్తంభం ఏళ్ళ తరబడి ఒరిగి వ్రేలాడుతున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లు నిమ్మ కు నీరెత్తి నట్లు వ్యవహరించడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు అద్దం పడుతుందని, పొలం మధ్యలో ఉండటం ద్వారా పొలం పనులు చేస్తున్నప్పుడు విద్యుత్ స్తంభం ఎప్పుడైన కూలి పోయే ప్రమాదం ఉందని, వర్షాకాలంలో ఇలాంటి అస్తవ్యస్తమైన విద్యుత్ స్తంభాల ద్వారాఎన్నోసార్లు విద్యుత్ అంతరాయాలు కలిగి విద్యుత్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయని విద్యుత్ అధికారుల తీరు విమర్శలకు దారితీస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అస్తవ్యస్తంగా ఉన్నటువంటి స్తంభాలను సరిచేసి వేసవికాలంవిద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని ప్రజలు చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

పేదలకు సీఎం జగన్ మోసం : టిడిపి



భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీసీ

ప్రజాశక్తి - బనగానపల్లె

పేద ప్రజలకు సొంతిల్లు కట్టిస్తామని నమ్మించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. గురువారం నియోజకవర్గంలోని కోవెలకుంట్ల పట్టణంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం సమావేశంలో బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవానికి సొంతిల్లు కట్టిస్తానని నమ్మించి సీఎం జగన్ మోసం చేశారని విమర్శించారు. నియోజకవర్గంలో పలు చోట్ల ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అండదండలతో జగనన్న కాలనీలో ఏకపక్షంగా వైసిపి నాయకులు వారి అనుచరులు ఇళ్ల స్థలాలను పం చుకొని పేద ప్రజలకు అందకుండా దారుణంగా మోసం చేశారని ఆరోపిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గడ్డం నాగేశ్వరరెడ్డి, టిడిపి నాయకులు బివి ప్రసాద్ రెడ్డి, అమడాల మద్దిలేటి, డాక్టర్ పేరా శ్రీధర్ రెడ్డి, గువ్వల సుబ్బారెడ్డి, మురళి, రాజశేఖర్, తెలుగు యువత నాయకులు గడ్డం అమర్నాథ్ రెడ్డి , జనసేన నాయకులు గుర్రప్ప, టీడీపీ , జనసేన నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

విజయం తథ్యం : భూమాఅఖిల ప్రియ



చాగలమర్రిలో ప్రచారం నిర్వహిస్తున్న భూమా అఖిలప్రియ

చాగలమర్రి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని మాజీమంత్రి భూమా అఖిలప్రియ ధీమా వ్యక్తం చేశారు. చాగలమర్రి పట్టణంలోని 2వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న మాజీమంత్రి భూమా అఖిలప్రియకు టిడిపి శ్రేణులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. అనంతరం వార్డులో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి కి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మైనార్టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్సర్ బాషా , మండల కన్వీనర్ నరసింహారెడ్డి, నాయకులు ఎంఎస్ షమి, కొలిమి ఉసేన్వలి, కొలిమి షరీఫ్, నూర్ బాషా, ముళ్ళ అజీం, గఫార్ , ఇర్షాద్ కరిముల్లా, హనీఫ్,మౌళాళి, మద్దూర్ మా బులాల్, షబ్బీర్ఆవుల ప్రతాప్, రజాక్, కామిశెటి రమేష్,అబ్దుల్లా టైలర్ ఖాధర్,జెట్టి నాగరాజు,కెఆర్‌కె రవి, బషీర్, నాగూర్, కాజా రసూల్, రఫీ, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపిని సాగనంపాలి

- కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

ప్యాపిలి : డోన్ నియోజకవర్గంలో వైసీపీని ఇంటికి సాగనంపి టిడిపి జెండా ఎగరేస్తామని పార్టీ అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం ప్యాపిలి పట్టణంలో ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ గత ఐదేళ్లలో నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. భవిష్యత్తుకు ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరి మన్ననలు పొందేవిధంగా డోన్ నియోజకవర్గంను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తనను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరావు యాదవ్, లక్కసాగరం లక్ష్మిరెడ్డి, కేశన్న గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, రాంమోహన్ యాదవ్, ఖాజాపీర్, వెంకట రమణాచారి, కిట్టు, కొంగనపల్లి మధు, చల్లావీర, పరమేష్, కోదండ రామయ్య, రజిని, రమేష్, వెంకటేష్, దీపు, గోపాల్, అక్బర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు. **బేతంచర్ల:** తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మహాశక్తి పథకంతో మహిళలే మహారాణులని డోన్ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కూతురు కోట్ల చిత్రమ్మ అన్నారు. బేతంచెర్ల నగర పంచాయతీ 7,15,16 కౌన్సిల్ నందు బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం స్థానిక వార్డు టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి టిడిపి పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, మేకల నాగరాజు, రూబిన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్ల చిత్రమ్మ ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జనసేన సైనికులు చల్ల మద్దిలేటి స్వామి, నాగరాజు, శ్రీ కంటి మధు తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్ చౌదరి, బుగ్గన మాధవి రెడ్డి, ఫయాజ్, నాగరాజు, మాధవ విజయ్,కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్యాపిలిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న కోట్ల చిత్రమ్మ



పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలుకుతున్న మాండ్ర శివానందరెడ్డి

రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన : టిడిపి

ప్రజాశక్తి - నందికొట్కూర్

రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన నచ్చక ఆ పార్టీ నాయకులు టిడిపిలో చేరుతున్నారని టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని 12వ వార్డు మారుతి నగర్‌లో షకీల్ అహ్మద్, లాయర్ జాకీర్ హుస్సేన్, ముత్తు జావలి, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు, నాయకులు తాటిపాటి అయ్యన్న, ఏసేపులు వైసీపీని వీడి మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టిడిపికి తీర్థం పుచ్చుకున్నారు. వారికి మాండ్ర కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు స్థానిక ఎన్నికలలో టిడిపిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయ సూర్య, కళాకర్, వేణుగోపాల్, బాబు, నాగులూటి బాబు సాహెబ్, సతీష్, హుస్సేన్, రవి, శ్రీనివాసులు, నవీన్, అశోక్, బుజ్జి, రవణమ్మ, సులోచనమ్మ, ఏసమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

జగన్ పని అయిపోయింది

- కార్యకర్తలారా కాంగ్రెస్‌లోకి రండి

- డిసిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న జె.లక్ష్మీనరసింహ యాదవ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని అయిపోయిందని, వైసిపి నాయకులు కాంగ్రెస్‌లో ఉండి పోయిన నాయకులు పార్టీలోకి తిరిగి రావాలని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం నంద్యాల పట్టణంలో రాజీవ్ గాంధీ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జగన్ ప్రభుత్వం పట్ల అసంతృప్తి ఉన్నారన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి మోసం చేసిన బిజెపితో పొత్తు పెట్టుకోవడం దుర్మార్గమన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అందరించాలని ఆయన కోరారు. సమావేశంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు చింతలయ్య, ఆంధ్రప్రదేశ్ పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల్ మోహన్రావు, నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బోయ రమణ, శ్రీరాములు, మద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

గడివేముల వాసికి ఇంపాక్ట్ అవార్డు

ప్రజాశక్తి - గడివేముల

గడివేములకు చెందిన దేశం రవీంద్రనాథ్ రెడ్డి సికింద్రాబాద్‌లో మినర్వా గ్రాండ్ హోటల్లో ట్రైనర్ కార్యక్రమంలో ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతకు, విద్యార్థులకు వ్యక్తిగత వికాసంపై అవగాహన కల్పిస్తూ లక్ష్యాలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్లాలని సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో స్ఫూర్తి ఇంచార్జ్ శ్యామ్ రాథోడ్, పెద్ద శివకుమార్, వాడేకర్ లక్ష్మణ్, షేక్ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు. దేశం రవీంద్రనాథ్ రెడ్డిని పలువురు మిత్రులు, గ్రామస్తులు, బంధువులు అభినందించారు.



అవార్డు అందుకుంటున్న దేశం రవీంద్రనాథ్ రెడ్డి

టిడిపి నాయకులను నిలదీయాలి : దార సుధీర్

ప్రజాశక్తి - కొత్తపల్లి

గత ఎన్నికల్లో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేశారో అందరికీ తెలుసని, మరోమారు మోసపూరిత హామీలతో వస్తున్న పార్టీ నేతలను ప్రజలు నిలదీయాలని నందికొట్కూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దార సుధీర్ అన్నారు. గురువారం మండలంలోని ముసలమడుగు, పాత మాడుగుల గ్రామాల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటింటి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని అన్నారు. మరోసారి వైసిపిని అదరించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్ధన్ రెడ్డి, మాజీ చైర్మన్ రామ సుబ్బారెడ్డి, మండల మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, సర్పంచి జమీలాభి, ఎంపీటీసీలు బాలరాజు, శివన్న, సచివాలయాల మండల కన్వీనర్ నాగలక్ష్మి రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, నాయకులు పాల్గొన్నారు.



పరిచయ కార్యక్రమంలో గ్రామస్తులతో ఎమ్మెల్యే అభ్యర్థి

టిడిపితోనే బిసిల సంక్షేమం : మాజీ ఎమ్మెల్యే బుడ్డా

ప్రజాశక్తి - వెలుగోడు

బిసిల అభ్యున్నతికి పాటు పడిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. గురువారం వెలుగోడు పట్టణం పాత తెలుగు పేట కాలనీకి చెందిన 80 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపితోనే బీసీల సంక్షేమం సాధ్యమని విశ్వసించి అనేక మంది పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. టిడిపి కండువా కప్పుకున్న వారిలో తెలుగు పెద్ద శేషన్న, తెలుగు తిమ్మయ్య, మాజీ ఎంపిటిసి రమణ, మాజీ ఎంపిటిసి బాలుడు, తెలుగు శ్రీనివాసులు, తెలుగు గోవిందు, వి.శ్రీను, గట్టప్పగారి వెంకటేశ్వర్లు ఉన్నారు. టిడిపిలో చేరిన వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించు కుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం టిడిపి నాయకులు పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

వెండి వస్తువులు బహూకరణ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానానికి కృష్ణా జిల్లా ఆవనిగడ్డకు చెందిన వల్లభనేని రామారావు, కృష్ణకుమారి దంపతులు వెండి వస్తువులను గురువారం బహూకరించారు. దాతలు బహూకరించిన వెండి వస్తువులలో 740 గ్రాముల బరువు కలిగిన వెండి బిందె–1, 390 గ్రాముల వెండి ప్రమిదలు 2, 150 గ్రాముల వెండి ప్లేట్ 1, 160 గ్రాముల అక్షిత గిన్నెలు 2, 35 గ్రాముల అగర్ బత్తి స్టాండ్ 1 ఉన్నాయి. ఈ వెండి వస్తువులను అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో ఆలయ సహాయ కార్యనిర్వహణదికారి జి.స్వాములుకు దాతలు అందజేశారు. దాతలకు శేష వస్త్రాలను, ప్రసాదాలను ఆలయ అధికారులు అందజేశారు.



వెండి వస్తువులు బహూకరిస్తున్న దాతలు

అన్నప్రసాద పథకానికి విరాళం

శ్రీశైల దేవస్థానం భక్తులకు అందిస్తున్న శాశ్వత అన్నప్రసాద పథకానికి గురువారం దాతలు గురువారం విరాళం అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన బి.సాంబశివరావు శాశ్వత అన్నప్రసాద పథకానికి 1 లక్ష 11 వేల 116 రూపాయలు మొత్తాన్ని దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. ఫణిధర ప్రసాద్‌కు అందజేశారు. విరాళం అందజేసిన దాతకు ఆలయ అధికారులు శేష వస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.

సారా, బెల్ట్ షాపులపై నిఘా

- సెబ్ సిఐ చంద్రమణి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రానున్న ఎన్నికలను దష్టిలో పెట్టుకొని ఆళ్లగడ్డ సెబ్ పరిధిలో ఎలాంటి నాటు సారా, అక్రమ మద్యానికి తావు లేకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు ఆళ్లగడ్డ సెబ్ సీఐ చంద్రమణి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ తమ స్టేషన్ పరిధి లోని ఐదు మండలాలలో ప్రతిరోజు రెండు మండలాల చొప్పున పర్యటిస్తూ బెల్టు షా పుల నివారణ కోసం గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 78 కేసులను నమోదు చేశామన్నారు. ఎక్కడైనా నాటుసారా తయారీ, అక్రమ బెల్ట్ షాపుల నిర్వహణ వంటి సమాచారాన్ని తమకు చేరవేస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచి నిందితులపై గట్టి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ముఖ్యంగా బైండోవర్ కేసులపైనా దృష్టి సారించడం జరిగిందన్నారు. తమ పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు నాటుసారాపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వీటివల్ల కుటుంబాలు రోడ్డున పడటమే కాకుండా అనారోగ్యానికి గురై ఎన్నో సమస్యలకు గురికాక తప్పదన్నారు. ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ బెల్టు షాపులపై గట్టిగా నిఘ ఉంచామన్నారు.



మాట్లాడుతున్న సిఐ చంద్రమణి

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - గడివేముల : గడివేముల మండలంలోని బొల్లవరం రస్తాలో నూతనంగా నిర్మిస్తున్న మాచర్ల లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి అర్చకులు కేశవయ్య అధ్వర్యంలో గురువారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు చెన్న కేశవయ్య, కమిటీ నిర్వాహకులు సివి రమణయ్య, రమణారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, నరహరి వెంకటేశ్వర్లు, జక్కుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

- నివాళులర్పించిన ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్య



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్య

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన నాగరాజు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న నందికొట్కూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య గ్రామానికి చేరుకుని నాగరాజు మృతదేహానికి నివాళు లర్పించారు. ఆయన వెంట మాండ్ర రత్నాకర్ రెడ్డి, మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నారాయణ, నాగరాజు తదితరులు ఉన్నారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో తిరుణాల సందర్భంగా సర్పంచి కొంగర నవీన్, రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన చిన్న బండ లాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. విజేతలకు బహుమతులు వరుసగా రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు దాతల సహాయంతో అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనేక నష్టాలు

ప్రజాశక్తి - కొత్తపల్లి

బాల్య వివాహాలు చేయడం వల్ల బాలికల జీవితానికి అనేక నష్టాలు కలుగుతాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ తెలిపారు. గురువారం మండలంలోని దుద్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలను ఎవరు ప్రోత్సహించరాదన్నారు. గుడ్, బ్యాడ్ టచ్‌ల పట్ల కిశోర బాలికలు అవగాహన కలిగి ఉండాలన్నారు. టీచర్లు వెంకటేశ్వర్లు రాఘవేంద్ర ఏఎన్ఎంలు త్రివేణి, విమల జ్యోతి, మహిళా పోలీస్ శ్రీలక్ష్మి, సిహెచ్ఓ విజయశాంతి అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూపర్వైజర్

ఎన్నికల నిబంధనలు అమలు చేయాలి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్నికల నిబంధనావళిని కచ్చితంగా అమలు చేయాలని ఎంపీడీవో విజయరావు సూచించారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ వాలంటీర్లు ఎన్నికలకు దూరంగా ఉండాలన్నారు. రాజకీయ నాయకుల ఫొటోలు, అడ్వర్టైజ్మెంట్లు ఎక్కడ ఉన్నా తొలగించాలని, బ్యానర్లు, స్టిక్కర్లు ఎక్కడ కనిపించకూడదని తెలియజేశారు. ఎన్నికల నిబంధనల అమలులో విఫలమైతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ

రుద్రవరం :ప్రస్తుతము ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలని పంచాయతీ కార్యదర్శులకు ఈవోపీఆర్డి శ్రీనివాస శర్మ సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో ఇంటి పన్నులు నీటి కుళాయిల పన్నులు త్వరగా వసూళ్ల పూర్తి చేయాలన్నారు. గ్రామ వాలంటీర్లను ఇంటి పన్నులు వసూళ్ల ఇతర ప్రభుత్వ కార్యకలాపాలకు వారిని ఉపయోగించుకోవద్దన్నారు. అనంతరంఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రమోద్ మాట్లాడుతూ వేసవి కారణంగా గ్రామాలలో ఎక్కడైనా నీటి సమస్య ఉన్నట్లయితే వెంటనే ఆ సమాచారాన్ని తెలియజేయాలన్నారు. గ్రామాలలో కొత్తగా బోరుబావులను అధికారుల అనుమతి లేకుండా వేయకూడదు అన్నారు. ఎవరైనా నిబంధనలో అతిక్రమించి బోరుబావులు వేయించినట్లయితే అటువంటి వారిపై చర్య లు తప్పమన్నారు. గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు